సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

మంగళవారం, ఆగస్టు 20, 2024


డిజిటల్

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్:99854 44342

తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : కేటీఆర్‌కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు కౌంటర్ ఇచ్చారు. పదేళ్లు బీఆర్ఎస్ అధికారం ఉన్నా.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేదని ఆయన విమర్శించారు. ఇప్పుడు మేము రాజీవ్ గాంధీ విగ్రహం పెడతాం అంటే తొలగిసాం అంటున్నాడని ఆయన మండిపడ్డారు. విదేశాల్లో చదువుకున్న వ్యక్తివి.. ఇవేం బుద్దులు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ సర్కార్ వచ్చిన తర్వాత మీరు ఏం విగ్రహం పెట్టుకుంటారో పెట్టుకోండి అని ఆయన వ్యాఖ్యానించారు. ఎయిర్ పోర్ట్ పేరు మారుస్తాం అని అనవరస మాటలు మాట్లాడకు అని అన్నారు. మీ నాన్నకి రాజకీయం భిక్ష రాజీవ్ గాంధీ తోనే అని, నీ స్థాయి నువ్వే తగ్గించుకునే మాటలు మాట్లాడటం మానుకో అని హనుమంతరావు హితవు పలికారు. త్యాగం చేసిన రాజీవ్ గాంధీ పేరు మారుస్తా అనకు అని, మరోసారి రాజీవ్ గాంధీ గురించి మాట్లాడితే నీకే అవమానం అని ఆయన అన్నారు. మేము కూడా మాట్లాడతాం.. దెబ్బకు దెబ్బ మా పద్ధతి కాదన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై కేటీఆర్‌కు హన్మంతరావు ప్రశ్న

# పదేళ్లలో ఏం చేశావ్!



3 లో..

# చెట్లకు రాఖీ

- ఐదేళ్లుగా స్వయంగా తయారు చేస్తూ కడుతున్న బ్లెస్సి
- సోదరులకంటే ముందే చెట్లకు కడుతానంటున్న ప్రకృతి ప్రేమికులురాలు
- ప్రాణవాయువు అందించే చెట్లే ముఖ్యమంటున్న బాలిక
- తండ్రి ప్రకృతి ప్రకాష్ అడుగు జాడలో నడుస్తున్న కూతురు



# రాఖీపండుగ వేళ విషాదం

## తమ్ముడికి రాఖీ కట్టి కన్నుమూసిన అక్క

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** పవిత్రమైన రాఖీ పండుగ పూట మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకున్నది. ఆస్పత్రిలో కొన ఊపిరితో ఉన్న ఓ యువతి తన సోదరులకు రాఖీ కట్టి కన్నుమూసింది. ఈ ఘటన స్థానికులతో పాటు విషయం తెలిసిన ప్రతి ఒక్కరినీ కన్నీళ్లు పెట్టించింది. జిల్లాలోని నర్సింహులపేట మండలం కోదాడలో డిప్లొమా చదువుతున్న ఓ యువతి ప్రేమ పేరుతో ఓ ఆకతాయి వేధిస్తుండటంతో మనస్తాపం చెంది గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం హుటాహుటినా ఆస్పత్రిలో చేర్పించారు. కొన ఊపిరితో ఉన్న తాను రక్షాబంధన్ వరకు ఉంటానో లేదోనని భావించి శనివారం రాత్రి తమ్ముడు, అన్నలకు రాఖీ కట్టింది. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే తుదిశ్వాస విడిచింది. కళ్ల ముందే తమ కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తోడబుట్టిన వారి రోదనలు మిన్నంటాయి. ఇదంతా వీడియో తీశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లను కూడా కన్నీరు పెట్టిస్తున్నది.



## నిర్ణీత గడువులోగా ప్రజావాణి అర్జీలు పరిష్కరించాలి

### ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు సోమవారం స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే ప్రజా వాణి దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని అధికారులను ఆదేశించారు. కచ్చితంగా గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సిరిసిల్ల, కోనరావుపేట, ఇల్లంతకుంట తహసీలార్ కార్యాలయాలు, సర్వే, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సెస్, విద్యా, ఉపాధి, వ్యవసాయ శాఖలకు ఒకటి చొప్పున దరఖాస్తు వచ్చాయి.

# తండ్రి భుజాల పైకి ఎక్కి..

- హాస్టల్ లోకి అనుమతి నిరాకరించిన సిబ్బంది
- కిటికీలోంచి రాఖీ కట్టించుకున్న తమ్ముడు
- వైరల్ అవుతున్న వీడియా

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రాఖీ పండుగ పర్వదినం సందర్భంగా హృదయాన్ని కదిలించే సన్నివేశం చోటు చేసుకున్నది. గురుకుల పాఠశాల లోపలికి అనుమతించకపోవడంతో బయట కిటికీ నుంచి తమ్ముడు అక్కలతో రాఖీ కట్టించుకున్నారు. ఈ సమయంలో తండ్రి భుజంపై బాలుడు కూర్చునే సన్నివేశం అందరినీ కదిలిస్తున్నది. వివరాల్లోకి వెళితే.. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సోషల్ వేల్ఫేర్ గురుకుల పాఠశాలలో అశ్విక, సహస్ర అనే ఇద్దరు చిన్నారులు చదువుతున్నారు. సోమవారం రాఖీ పండుగ కావడంతో అక్కలతో రాఖీ కట్టించుకునేందుకు తమ్ముడు జితేంద్ర ఎంతో ఉత్సాహంగా వచ్చాడు. తీరా పాఠశాల సిబ్బంది లోనికి అనుమతిచ్చేందుకు నిరాకరించారు. దాంతో చేసేదేం లేక తండ్రి భుజంపైకి ఎక్కి కిటికీలోంచి అక్కలతో రాఖీ కట్టించుకున్నాడు. ఈ సమయంలో అక్కడే ఉన్న కొందరు ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అది కాస్త వైరల్ కావడంతో వీడియో చూసిన అందరూ అక్కాతమ్ముడి ప్రేమను ప్రశంసించడంతో పాటు పాఠశాల సిబ్బందిపై మండిపడుతున్నారు.





### డ్యూటీలోనే కండక్టర్‌కు..

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి గుర్తుగా చేసుకునేదే రాఖీ పండుగ. అలాంటి ఈ పర్వదినం గొప్పతనాన్ని చాటిన అపురూప సంఘటన హన్మకొండ జిల్లాలో చోటు చేసుకున్నది. కండక్టర్ గా విధుల్లో ఉన్న తమ్ముడికి బస్సులోనే అక్క రాఖీ కట్టింది. పోకల కృష్ణమూర్తి భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. పండక్కి సెలవు దొరక్కపోవడంతో సోమవారం ఆయన డ్యూటీలోనే ఉన్నారు. తమ్ముడిపై ప్రేమతో రాఖీ కట్టాలనుకున్న ఆయన సోదరి ముక్క సరస్వతి.. శాయంపేట మండలం పెద్ద కోడెపాక క్రాస్ వద్ద వేచి చూశారు. హన్మకొండ నుంచి వస్తున్న బస్సును ఆపి.. డ్యూటీలో ఉన్న తమ్ముడికి రాఖీ కట్టారు. ఎంతో ఆప్యాయంగా మిఠాయిలు తినిపించారు. వారిద్దరి ఆప్యాయతను చూసిన ప్రయాణికులు ఆనందంతో అభినందనలు తెలిపారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ప్రపంచ ఫోటో గ్రఫీ డేను ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండలంలోని యువతి, యువకులకు ఫోటోగ్రాఫర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో గ్రాఫర్స్ అధ్యక్షుడు మక్బూల్ ఉపాధ్యక్షుడు చారి రుద్రూర్ అధ్యక్షుడు మోహన్ సభ్యులు నవీన్ వినీత్ పవన్ చంటి దినేష్ బక్క ప్రవీణ్ వివిధ గ్రామాల ఫోటోగ్రాఫర్స్ యువకులు పాల్గొన్నారు.

# గల్ఫ్ తమ్ముళ్లకు రాఖీలు కట్టిన అబుదాబి అక్క

## దుబాయిలో రాఖీ పండుగ



**దుబాయి :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశం దుబాయి లోని బర్ దుబాయి ప్రాంతంలో తెలంగాణ గల్ఫ్ ప్రవాసులు సెలవు రోజైన ఆదివారం రాఖీ పండుగ సమూహంగా జరుపుకున్నారు. అబుదాబి లో నివసించే వేములవాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ప్రియా సింగిరెడ్డి గత నాలుగేళ్లుగా 200 రాఖీలు దుబాయి లోని ప్రవాస సోదరులకు బహుమతిగా పంపేవారు. ఈసారి స్వయంగా తన భర్త వెంకట్ రెడ్డి, కుమారుడు ధీరజ్, కుమార్తె దీక్షితలతో కలిసి దుబాయికి వచ్చి 250 మంది తెలంగాణ గల్ఫ్ కార్మికులకు రాఖీలు కట్టారు. కుటుంబానికి దూరంగా సుదూర దేశాలలో ఉన్న కార్మిక సోదరులు తమ సాంప్రదాయ పండుగలను జరుపుకోవడం వలన ఉల్లాసాన్ని పొందుతారని, సామూహిక జీవనం వలన మానసిక ఒత్తిడి తగ్గుతుందని ప్రియ సింగిరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. గల్ఫ్ దేశాలలో మన కార్మికుల ఆత్మహత్యల నివారణకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవరకొండ శంకర్, కోరేపు మల్లేష్, మోతె రాములు, బొల్లి కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పరాయి దేశంలో తమ ఆడపడుచుతో రాఖీ కట్టించుకోవడం ఎంతో సంతోషకరమని దేశవేని శంకర్, మోతె బాబు, కిషన్, కుమార్ ఎగుర్ల, జెడ మల్లేష్, తిరుపతి, నందు, లక్ష్మణ్, కిషన్, సుమంత్, రాము కటకం అన్నారు. రాఖీలు కట్టిన ప్రియా సింగిరెడ్డికి వారు పట్టు చీరను, ఆమె భర్త వెంకట్ రెడ్డికి శాలువాను బహుకరించారు.

# చెట్లకు రాఖీ



- ఐదేళ్లుగా స్వయంగా తయారు చేస్తూ కడుతున్న బ్లేస్సి
- సోదరులకంటే ముందే చెట్లకు కడుతానంటున్న ప్రకృతి ప్రేమికులురాలు
- ప్రాణవాయువు అందించే చెట్లే ముఖ్యమంటున్న బాలిక
- తండ్రి ప్రకృతి ప్రకాష్ అడుగు జాడలో నడుస్తున్న కూతురు





**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** రాఖీ పండగ వేళ ప్రేమతో చెట్లకు రాఖీలు కట్టింది ప్రకృతి ప్రేమికురాలు బ్లేస్సి. రాఖీ పండుగ వేళ ఆ చిన్నారి పర్యావరణహితాన్ని చాటింది. ప్రాణవాయువుని ఇచ్చే చెట్లకు రాఖీలు కట్టి అనుబంధానికి సరికొత్త నిర్వచనం ఇచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన, ప్రకృతి ప్రకాష్ కూతురు బ్లేస్సి (10) స్వయంగా 100 రాఖీలను పేపర్ తో తయారు చేసి తన ఇంటి ఆవరణంలో తాను నాటిన చెట్లకు రాఖీలనుకట్టింది. ఐదు సంవత్సరాలుగా రాఖీలను తయారు చేస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న హరితహారంలో నాటిన చెట్లకు సైతం రాఖీలను గతంలో కూడా కట్టింది. రెండు రోజులుగా పేపర్ రాఖీలను తయారు చేసి సోమవారం 100 రాఖీలను కట్టింది. గతంలోనూ ఈ చిన్నారి తన తండ్రితో కలిసి విత్తలను సేకరించి విత్తన బంతులను చేసి తన తండ్రి సహాయంతో అటవీ ప్రాంతాల్లో వెదజల్లింది. ఈ సందర్భంగా బ్లేస్సి మాట్లాడుతూ రాఖీలు సోదరులకే పరిమితం కాదని, సోదరులతో పాటు మనం పుట్టినప్పటినుంచి చెట్లు తామ ప్రాణవాయువు ఇస్తూ మనం కనుమూసి కాలగర్భంలో కలిసిపోయేంత వరకు కంటికి రెప్పలా కాపాడుతూనే ఉన్నాయన్నారు. చెట్లే మనకు నూరేళ్లు రక్ష అని రక్షాబంధన్ లో భాగంగా ప్రతి ఒక్కరూ చెట్లకు రాఖీలు కట్టాలని కోరింది. తన సొంత సోదరుని కంటే ముందు చెట్లకే రాఖీలు కట్టినానని వివరించింది.



రాఖీ పౌర్ణమి సందర్బంగా పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ని షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద కలిసి, రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనుబంధాల వేడుకను ఆనందోత్సాహలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

- తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)



జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ ముదిరాజ్ కు రాఖీ కడుతున్న చెల్లెలు.

- తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)



ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన నాయకురాల్లు ఎమ్మెల్యే వివేకానంద్ని కలిసి "రాఖీలను" కడుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.







## శ్రీవేద హైస్కూల్లో రక్షాబంధన్ వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్లో రక్షాబంధన్ వేడుకలను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నేను నీకు రక్ష.., నువ్వు నాకు రక్ష మనమిద్దరం ఈ దేశానికి ధర్మానికి రక్ష అంటూ ఒకరినొకరు రాఖీని కట్టుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అక్కా చెల్లెల్ల అన్న తమ్ముళ్ల అనుబంధానికి ప్రత్యేక ప్రేమ అనురాగాల కలబోతాయ్ రక్షాబంధన్, పండుగ అందరిలోనూ సుఖసంతోషాలు నింపాలని సోదరీ సోదరీమణులకు కోరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఖండ కార్యవర్గ గాండ్ల గోపి, శ్రీవేద పాఠశాల కరస్పాండెంట్ తెల్ల రవికుమార్, కప్ప సంతోష్, రుద్ర శివ, శ్రీను, సాయి,శివ, తేజ రాజు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడికేష్ లింగమయ్య ఆలయంలో అన్నదానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని గన్నారం గ్రామపంచాయతీలో గల అడికేష్ లింగమయ్య ఆలయంలో శ్రావణ మాసం మూడవ సోమవారం మద్దినేని రామచంద్రరావు దంపతులు ప్రత్యేక పూజలు చేసి, శాంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అడికేష్ లింగమయ్య ఆల యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మద్దినేని రామచంద్రరావు మాట్లాడుతూ.. నాగేంద్ర పూర్ పక్కన లింగమయ్య ఆలయం చాలా పురాతనమైనది. ఈ ఆలయానికి ఒక ప్రత్యేకత ఉందని భక్తులకు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, మద్దినేని సరోజా చలపతిరావు దంపతులు, చుట్టు పక్కల గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించాలి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలంలోని టూ వీలర్ వాహనాదారులకు ఎస్ఐ సం దీప్ అవగాహన సదస్సు కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. టూ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సును, హెల్మెట్ ను ధరించి ప్రయా ణం చేయాలని సూచించారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి యువకుడు లైసెన్స్ తీసుకోని వా హనం నడపాలని తెలియజేశారు. లైసెన్స్, హెల్మెట్ ధరించని యెడల చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఆధార్ కేంద్రం ప్రారంభం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** బీఎస్ఎన్ఎల్ టెలికాం సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల పోస్ట్ ఆఫీస్‌లో శాశ్వత ఆధార్ కార్డు కేంద్రాన్ని బీఎస్ఎన్ఎల్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఎస్డీఈ, జనార్ధన్, తిరుమల్, జేటీఓ నరేష్, జేఈఈ వెంకటేశ్వర్లు, కుసుమ రామచంద్రం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కావాల్సినన్ని నవ్వులు పంచుతా



'దర్శకుడు లక్ష్మణ్ కార్య నన్ను ఇన్‌స్టాలో చూసి పిలిపించారు. ఆఫీస్‌కి వెళ్లాక ఆడిషన్స్ చేశారు. నా నటన నచ్చడంతో హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఇందులో నా పాత్ర ఆడియన్స్‌కి కావాల్సినంత నవ్వులు పంచుతుంది. నిజానికి నవ్వించడం కష్టం. నవ్వించగలిగామంటే నటిగా సక్సెస్ అయినట్టే. అందుకే కాస్త కష్టమైనా ఇష్టంగా ఈ పాత్ర చేశా. ' అని రమ్య పసుపులేటి అన్నారు. రావురమేశ్ హీరోగా రూపొందిన చిత్రం 'మారుతీనగర్ సుబ్రమణ్యం'. ఇందులో రావురమేశ్ కొడుకుగా నటించిన అంకిత్ కొయ్యకు జోడీగా రమ్య నటించింది. లక్ష్మణ్ కార్య దర్శకత్వంలో బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 23న విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం రమ్య విలేకరులతో ముచ్చటించింది. 'ఇందులో నేను పద్దెనిమిదేండ్ల అమ్మాయిగా నటించా. క్యూట్ లవ్‌స్టోరీ కూడా ఉంటుంది. కథ రీత్యా గ్లామరస్, ట్రెడిషనల్‌గా రెండు రకాలుగా కనిపిస్తా.' అని చెప్పుకొచ్చింది రమ్య. సిద్ శ్రీరామ్ పాడిన 'మేడమ్ సార్ మేడమ్..' పాటకు మంచి స్పందన వస్తున్నదని, అంకిత్ కొయ్య మంచి నటుడు, వెరీ అమేజింగ్ కోయాక్టర్ అని, రావురమేశ్, ఇంద్రజ లాంటి సీనియర్స్‌తో కలిసి నటించడం గొప్ప అనుభవమని రమ్య పేర్కొన్నారు.

